రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## జూన్ 15లోపు

# లైఫ్ సర్టిఫికెట్లు




అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, పాల్గొన్న డిఆర్‌డిఓ, డిపిఎం

◆బయోమెట్రిక్‌తో పెన్షనర్ల ధృవీకరణ ◆మొబైల్ యాప్ ద్వారా ఫేస్ రికగ్నిషన్ ◆అర్హులకే సంక్షేమ ఫలాలు అందాలి ◆అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 15, ప్రభాతవార్త** : అర్హులైన లబ్ధిదారులకే ప్రభుత్వ ఫలాలు అందించేలా చూడాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ స్పష్టం చేశారు. శుక్రవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆధ్వర్యంలో 'చేయూత పెన్షన్' దారుల జీవన నిర్ధారణ, వెరిఫికేషన్ యాప్ వినియోగంపై అవగాహన–శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.

**మృతులకూ పెన్షన్ వెళ్లే సంస్కృతి వద్దు**

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మరణించిన వ్యక్తులకు అనధికారికంగ పెన్షన్ చెల్లింపులు జరగకుండా నిరోధించాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకే ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సాంకేతిక పరంగా టిజి ఆన్‌లైన్ (టిజిఆన్‌లైన్) సహకారంతో అభివృద్ధి చేసిన ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా ఫేస్ రికగ్నేషన్, బయోమెట్రిక్ వేలి ముద్రల ద్వారా లబ్ధిదారుల ధృవీకరణ చేపట్టటం జరుగుతుందన్నారు.

**పంచాయతీ కార్యదర్శులే కీలకం**

ఈ నిర్వహణలో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ కార్యదర్శులు, పట్టణ ప్రాంతాల్లో వార్డు అధికారులు, బిల్‌కలెక్టర్లు ఈ ప్రక్రియను నిర్వహిస్తారని అన్నారు.

వృద్ధులు, దివ్యాంగుల కోసం వారి ఇళ్ల వద్దకే వెళ్లి ధృవీకరణ చేస్తారని అన్నారు. ఈ జీవన నిర్ధారణ ప్రక్రియ మే 15నుంచి జూన్ 15వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. సాంకేతిక కారణాల వల్ల ముఖ గుర్తింపు లేదా వేలిముద్రలు విఫలమైతే అటువంటి కేసులను ప్రత్యేకంగా జాబితా చేసి చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ సాంబశివరావు, డిపిఎం, టీజి ఆన్‌లైన్ ప్రతినిధులు పాల్గొని సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలను అందించారు.



# లబ్ధిదారులకు బాసట

★నిరుపేదలకు ఇచ్చిన ప్రభుత్వ భూమిలో అక్రమార్కుల పాగా

★ప్రజావాణిలో ఫిర్యాదులకు స్పందించిన అధికార యంత్రాంగం

★జెసిబిలతో కూలదోసి లబ్ధిదారులకు అండగా నిలిచిన వైనం

**శామీర్‌పేట, మే 15, ప్రభాతవార్త** : శామీర్‌పేటలోని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు శుక్రవారం కొరడా ఝుళిపించారు. వివరాలలోకి వెళితే.. శామీర్‌పేటలోని సర్వేనెంబరు 79లో 500గజాల స్థలాన్ని మేరు (దర్జీ) కులస్థుల అభివృద్ధి కోసం ప్రభుత్వం గతంలో కేటాయించింది. ఈ భూమిపై కొందరు కన్నేశారు. అక్రమంగా నిర్మాణాలు చేసి స్వాధీనం చేసుకోవటానికి రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తమకు ఇచ్చిన భూమిని కబ్జా నుంచి కాపాడాలని కోరుతూ మేరు (దర్జీ) వర్గానికి చెందిన లబ్ధిదారులు ప్రజావాణిలోను, శామీర్‌పేట తహసీల్దార్ కార్యాలయంలోను, జిహెచ్‌ఎంసి కీసర సర్కిల్ కార్యాలయంలోను వివిధ సందర్భాలలో ఫిర్యాదు చేశారు. దీంతో శామీర్‌పేట తహసీల్దార్ ఆదేశాల మేరకు ఆర్‌ఐ రాఘవసాగర్ ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది శుక్రవారం రంగంలోకి దిగారు. అక్రమ నిర్మాణాలను జెసిబితో కూల్చివేశారు. తమ గోడు ఆలకించి ప్రభుత్వం ఇచ్చిన స్థలాన్ని రక్షించినందుకు మేరు (దర్జీ) వర్గీలయులు హర్షం వ్యక్తం చేశారు. కుల సంఘాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇచ్చిన స్థలాలను కబ్జాకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్‌ఐ రాఘవసాగర్ హెచ్చరించారు.



శామీర్‌పేటలో మేరు (దర్జీ) వర్గాలకు కేటాయించిన ప్రభుత్వ భూమిలో ఆక్రమ నిర్మాణాలను కూల్చివేసిన దృశ్యం



# మిల్లులపై నిఘా

- కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వలు పెరగద్దు
- మిల్లింగ్ ప్రక్రియలో టార్గెట్ సాధించాల్సిందే
- సమన్వయంతో ప్రత్యేక పర్యవేక్షణ
- జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ ఆదేశం



మిల్లర్లు, అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**వికారాబాద్, ప్రభాతవార్త** : జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్‌తివారి మిల్లర్లకు సూచించారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో మిల్లర్లు, అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని తక్షణమే స్వీకరించి, నాణ్యత ప్రమాణాల ప్రకారం మిల్లింగ్ ప్రక్రియను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వలు పెరగకుండా మిలర్లు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

ధాన్యం రవాణా, హమాలి, నిల్వలు, మిల్లింగ్ ప్రక్రియలో ఎటువంటి ఆలస్యం జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రైతులకు చెల్లింపులు త్వరితగతిన జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని, వరి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి మిల్లు దగ్గర సంబంధిత అధికారులు పర్యవేక్షణ చేస్తారని, అనుకున్న లక్ష్యాన్ని పూర్తి చేయాలని మిల్లర్లకు ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగ కుండ పోలీస్ అధికారుల సహకారముంటుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, అడిషనల్ ఎస్‌పి రాములునాయక్, డీఆర్‌డీఏ శ్రీనివాస్, డీఎస్‌పీలు, పౌర సరఫరాల శాఖ అధికారులు, మోహన్ కృష్ణ,సుదర్శన్ మార్కెటింగ్ శాఖ అధికారులు, మిలర్లు పాల్గొన్నారు.

# లోడింగ్ ట్రబుల్స్ రాకూడదు

**కొరత లేకుండా లారీలు, హమాలీలను సిద్ధం చేయండి**

**వర్షాకాలంలో మక్క ధాన్యం నిల్వలకు నష్టం రాకుండా చర్యలు**

**అదనపు కలెక్టర్ వెంకటాచారి**

**పరిగి. మే 15, ప్రభాతవార్త** : వికారాబాద్ జిల్లా, పరిగి నియోజకవర్గంలో వరి, మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలను శుక్రవారం చేసిన జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) వెంకటాచారి ఆకస్మిక తనిఖీ చేశారు. పరిగి మండలంలో సుల్తాన్ పూర్ వరి కొనుగోలు కేంద్రం, పరిగి వెంకట సాయి రైస్ మిల్లును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ, లోడింగ్, లిఫ్టింగ్ తదితర పనుల పురోగతిని అదనపు కలెక్టర్ సమీక్షించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందుల కలుగకుండా కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. లోడింగ్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అందుకు అవసరమైన లారీలు, హమాలీలను తగిన సంఖ్యలో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు ఇబ్బందులు అవసరమైన అన్ని సౌకర్యాలు కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని, తేమ శాతం, నాణ్యత ప్రమాణాల పరిశీలనలో పారదర్శకత పాటించాలని సూచించారు. పరిగి మండలంలో నిర్వహిస్తున్న మొక్కజొన్న సేకరణ కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. మొక్కజొన్నను వెంటనే సేకరించేలా తగిన సంఖ్యలో హమాలీలను ఏర్పాటు చేయాలని, సేకరించిన ధాన్యాన్ని కేటాయించిన గోదాములకు తరలించేందుకు అవసరమైన వాహనాలను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశించారు. ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రాబోయే వర్షాలను దృష్టిలో ఉంచుకుని వరి, మొక్కజొన్న నిల్వల్లో ఎటువంటి నష్టం జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యాన్ని భద్రపరిచేందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ పర్యటనలో డి ఎం సి ఎస్ మోహన్ కృష్ణ ,డి ఎస్ ఓ సుదర్శన్, తహసీల్దార్ వెంకటేశ్వరి. ఎంపీడీవో హరి ప్రియ రెడ్డి. మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాం రెడ్డి. రైతులు



వరి, మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు తనిఖీ చేస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ వెంకటాచారి

# అర్ధరాత్రి టిప్పర్ విధ్వంసం

**విద్యుత్ వైర్లు పెనవేసుకున్నా.. వాయువేగంతో డ్రైవింగ్**

**కుప్పకూలిన 12 కరెంట్ స్తంభాలు**

**ఆరు గ్రామాలకు నిలిచిపోయిన విద్యుత్ సరఫరా**

**డ్రైవర్ నిర్లక్ష్యంతో కొడంగల్‌లో భయోత్పాతం**

**జనసంచారం లేకపోవడంతో తప్పిన ముప్పు**



విద్యుత్ స్తంభాలకు రిపేర్లు చేస్తున్న సిబ్బంది

**కొడంగల్, మే 15, ప్రభాతవార్త** : కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని బూల్కపూర్‌లో గురువారం అర్ధరాత్రి టిప్పర్ బీభత్సం సృష్టించింది. ఈ సంఘటనలో పలు విద్యుత్ స్తంభాలు ధ్వంసం అయ్యాయి. పర్యవసానంగా ఆరు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వివరాలలోకి వెళితే.. బూల్కపూర్ శివారులోని డంపింగ్ యార్డ్‌లో మట్టి తవ్వకాలు చేపడుతున్న ఓ ప్రైవేట్ కంపెనీకి చెందిన టిప్పర్ హైడ్రాలిక్ బాడీనీ పెకెత్తిన స్థితిలోనే రోడ్డుపైకి వచ్చింది. ఈ క్రమంలో విద్యుత్ వైర్లకు టిప్పర్ చిక్కుకుంది. గమనించని డ్రైవర్ దాదాపు కిలోమీటరు మేర విద్యుత్ వైర్లను లాక్కుంటూ టిప్పర్‌ను నడిపాడు. వైర్లకు అనుసంధానంగా ఉన్న 12 విద్యుత్ స్తంభాలు ఒక్కొక్కటిగా కూలిపోవడంతో పాటు విద్యుత్ తీగలు తెగిపోయాయి. ఆ సమయంలో ఒక్కసారిగా భారీ శబ్దాలు వినిపించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురైయ్యారు. పలుచోట్ల విద్యుత్ తీగలు రోడ్డుపై పడిపోవడంతో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. అర్ధరాత్రి సమయంలో రోడ్డుపై జనసంచారం లేకపోవడంతో పెను ముప్పు తప్పిందని స్థానికులు స్థానికులు తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవి కాలం కావడంతో రాత్రంతా కరెంటు లేకపోవడంతో చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురైయ్యారని గ్రామస్థులు తెలిపారు. మరోపక్క తాగునీటి సరఫరాపైన ప్రభావితమైందని తెలిపారు. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని మరమ్మతు పనులు చేపట్టారు. విద్యుత్ శాఖ ఏఈ మాట్లాడుతూ బూల్కాపూర్ డంపింగ్ యార్డ్ పనుల్లో ఉన్న టిప్పర్ కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. పూర్తి స్థాయి విచారణ చేపట్టి బాధ్యులపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు.

# పఠన సంస్కృతి పెరగాలి

**గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోండి- గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్‌రెడ్డి**

**వికారాబాద్, ప్రభాతవార్త** : గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శేరి రాజేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు. విద్యార్థులు, ఉద్యోగార్థులు గ్రంథాలయ వనరులను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలి అని పేర్కొన్నారు. ప్రభుత్వం గ్రంథాలయాల అభివృద్ధి, పాఠశాల స్థాయిలో పఠన సంస్కృతి బలోపేతానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నదని తెలిపారు. జిల్లా విద్యాధికారి రేణుకా దేవి మాట్లాడుతూ, గ్రంథాలయంలో చదవడం ద్వారా మానసిక ప్రశాంతతతో పాటు ఏకాగ్రత పెంపొందుతుందని, తద్వారా విద్యార్థులు లక్ష్యాలను సులభంగా సాధించగలరని అన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వ పాఠ్యపుస్తకాలను అందుబాటులో ఉంచేందుకు సహకరిస్తామని తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.సురేష్ బాబు మాట్లాడుతూ, 1959 సంవత్సరం నుండి 2026 వరకు జిల్లా గ్రంథాలయం సాధించిన ప్రగతిని వివరించారు. సిబ్బంది కొరత ఉన్నప్పటికీ ఉద్యోగార్థులు, విద్యార్థుల కోసం మెరుగైన మౌలిక వసతులు, ప్రశాంత పఠన వాతావరణం కల్పించేందుకు కృషి జరుగుతోందని తెలిపారు. గ్రంథాలయాన్ని విజ్ఞాన దేవాలయంగా భావించి పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకుంటే విజయం సాధ్యమవుతుందని సూచించారు. ఈ సందర్భంగా వివిధ పోటీ పరీక్షలలో విజయం సాధించి ఉద్యోగాలు పొందిన సుమారు 13 మందిని ఘనంగా సన్మానించారు. తరచుగా గ్రంథాలయాన్ని వినియోగిస్తున్న పాఠకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యన్. బాబు సింగ్, గ్రంథాలయ సిబ్బంది అరవింద్, స్రవంతి, సరిత, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, డిఇవో రేణుకాదేవి

# ప్రాధాన్యం ప్రకారం నిధులు కేటాయింపు

**ఘట్‌కేసర్, మే 15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్‌లో నెలకొన్న ప్రజాసమస్యలను పరిష్కరించి అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ బిజెపి నాయకులు శుక్రవవారం మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి మీడియా కన్వీనర్–మాజీ మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు ఆధ్వర్యంలో పలువురు బిజెపి నాయకులు ఎంపీని ఆయన నివాసంలో కలిసి సిమెంట్ రోడ్లు, నీటి, డ్రైనేజీ సమస్యలు తెలియజేసి వినతి పత్రం ఇచ్చారు. ఎంపీ సానుకూలంగా స్పందించి అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు–మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గొంగళ్ల బాలేశ్, మాజీ సర్పంచ్ బట్టె శంకర్, నాయకులు రాచకట్ల శ్రీశైలం, కొలిచెలిమి సత్యనారాయణ, ఎర్రోళ్ల కుమారస్వామి, సంకు మల్లేశ్, గట్టుపల్లి మల్లేశ్, గట్టగళ్ల శంకర్, గ్యార చిరంజీవి, రాచకట్ల హరికృష్ణ, బద్దం నాగరాజు, తోటకూరి శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



ఎంపి ఈటలకు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

# పెట్రోల్ @ 110.89

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** అమెరికా, ఇరాన్ యుద్ధం నేపథ్యంలో తలెత్తుతున్న ఆటం కాల కారణంగా ఏర్పడిన ఇందన కొరతతో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ వినియోగదారులకి షాక్ ఇచ్చింది. దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలని రూ. 3 పెంచుతున్నట్లు ప్రకటించింది. కానీ ఎలాంటి పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ కొరత లేదని ప్రభుత్వం తెలిపింది. ఇక తాజాగా ఆయిల్ ధర పెరుగుదలతో హైదరాబాద్‌లో పెట్రోల్ ధర లీటర్ రూ. 3.39 పెరిగి రూ. 110.89 ఉంది. తాజాగా రిటైల్ కస్టమర్స్‌కీ పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతున్నట్లు కేంద్రం ప్రకటించింది. సుమారు గత 3 నెలలుగా జరుగుతున్న అమెరికా–ఇరాన్ యుద్ధం కారణంగా తలెత్తిన ఉద్రిక్తత పరిస్థితులు, అలాగే ఆయిల్ సరఫరాకి కీలకమైన హార్మోజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడం వంటి పరిస్థితుల వల్ల క్రూడ్ ఆయిల్ సరఫరాలో తీవ్ర అంతరాయం నెలకొంది. అలాగే ఈ యుద్ధం కారణంగా క్రూడ్ ఆయిల్ ధరలు భారీగా పెరగడంతో మన ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు తీవ్ర నష్టాలను ఎదుర్కోవడం జరిగింది. దీని కారణంగా పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం పెంచినట్లు అధికారులు తెలుపుతున్నారు.

**డీజిల్ ధర రూ. 98.96**

కేవలం పెట్రోల్ ధరలే కాకుండా డీజిల్ ధరలూ రోజురోజుకూ పెరుగుతున్నాయి. తాజాగా లీటర్ డీజిల్ ధర రూ. 3.26 పెరిగి రూ. 98.96 ఉంది. నష్టాలను మూట కట్టుకుంటున్నామంటూ ఆయిల్ కంపెనీలు పెట్రోల్, డీజిల్ ధరలను ఇష్టానురీతిగా పెంచేస్తుండటంతో వినియోగదారులు గగ్గోలుపెడుతున్నారు. ఆయిల్ కంపెనీలు నష్టాల బారినుంచి బయటపడేందుకు రోజువారీగా వడ్డిం చేస్తున్నాయి. ప్రధానంగా డీజిల్‌ధరను పెంచడం తో ఈ ప్రభాతం అన్ని రంగాలపై పడుతోంది.




డిజిపికి బొకే అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

# ఫ్రెండ్లీ పోలీస్ సేవలు భేష్

**ఘట్‌కేసర్, మే 15, ప్రభాతవార్త:** మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్‌రెడ్డి శుక్రవారం రాష్ట్ర డిజిపి సివి.ఆనంద్‌ను కలిశారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర డిజిపిగా బాధ్యతలు చేపట్టిన సివి.ఆనంద్‌ను హైదరాబాద్‌లోని డిజిపి కార్యాలయంలో సుధీర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నేరాల నియంత్రణకు ప్రజలకు స్నేహపూర్వక పోలీస్ సేవలు అభినందనీయంగా ఉన్నాయన్నారు.

## అనుమానాస్పద స్థితిలో కార్మికుడు మృతి

**రంగారెడ్డి అర్బన్ మే 15,ప్రభాతవార్త :** ఓ యువకార్మికుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన ఆర్‌జీఐఎ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.కొత్వాల్‌గూడ ఈకో ప్రకారం సమీపంలో పశ్చిమ బంగాల్ చెందిన తపోస్(32) అనే వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. ఈనెల 13న పశ్చిమ బంగాల్ నుంచి పని కోసం నగరానికి వచ్చిన తపోస్, కల్పతరు ప్రెస్టీజ్ సిటీలో పని చేయడానికి వచ్చినట్లు తోటి కార్మికులు తెలిపారు. మృతికిగల కారణాలు తెలియరాలేదు. కొండపై నుంచి పడి మృతి చెందాడా? లేక ఎవరైనా హత్య చేశారా? అనే కోణాల్లో ఆర్‌జిఐఎ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## పొదుపు మంత్రం.. అభివృద్ధి లక్ష్యం

### నందిగామలో మహిళా సమాఖ్య సభ్యుల సమావేశం



నందిగామలో ఎంసీఎల్పీ సమావేశంలో మాట్లాడుతున్న సి ఆర్ పి కవిత.

**నందిగామ, మే 15, ప్రభాతవార్త:** పొదుపు ద్వారానే ప్రగతి సాధ్యమని నందిగామ మండల మహిళా సమాఖ్య రిసోర్స్ పర్సన్ కావేరి అన్నారు. శుక్రవారం నందిగామ మండలం నందిగామ మండల మహిళా సమాఖ్య భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళా సంఘం సభ్యులకు శాసనాత్మక బాధ్యతలు, సామాజిక సమీకరణ, ఇందిరా మహిళా శక్తి భవనాలు, జీవనోపాధి యూనిట్లు కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పన, ఆడిట్ నిర్వహణ తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో మండల ఏపీఎం భగవంతు ,సమాఖ్య కార్యదర్శి అరుంధ, కోశాధికారి భాగ్య, సీసీలు అమృత, అనురాధ, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



పైప్‌లైన్ ద్వారా నీటిని అందజేస్తున్న సర్పంచ్

## తాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటాం

### సర్పంచ్ దేవి బాయి దేవ్‌జ నాయక్

**కుల్కచర్ల,మే,15 ప్రభాతవార్త:** తాగు నీటి సమస్య తలెత్తకుండ చర్యలు తీసుకుంటామని సర్పంచ్ దేవి బాయి దేవ్‌జ నాయక్ అన్నారు. మండల పరిధిలోని చెరువు ముందలి తాండ (కే) గ్రామ పంచాయతీలో త్రాగు నీటి సమస్య ఉందని గ్రహించి 1 కిలోమీటర్ దూరంలో నూతన బోరు వేసి పైప్‌లైన్ ద్వారా గ్రామ పంచాయతీ ప్రజలకు నీటి సమస్య పరిష్కారించడంతో తాండ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ దేవి బాయి దేవ్‌జ నాయక్ మాట్లాడుతూ..వేసవి దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఇబ్బందలు లేకుండా నీటికి కొరత రాకుండా శాశ్వత పరిష్కారం ఉండాలని భావించి నూతన బోరు ద్వారా నీరు అంద జేస్తున్నమని పేర్కొన్నారు.గ్రామ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్క రిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో హన్మనాయక్, చిన్య, జాన్య,సంతోష్,దేవమ్మ,సాలి బాయి,నీలమ్మ,తదరులు పాల్గొన్నారు.

## అకమ్రాలకు పాల్పడితే కఠిన చర్యలుంటాయి

**కుల్కచర్ల,మే,15 ప్రభాతవార్త:** అకమ్రాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రమేష్ కుమార్ పేర్కొన్నారు.మండల కేంద్రంలోని ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్,ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కలప తరలిస్తున్న లారిని కుల్కచర్ల పోలిసులు సీజ్ చేసి స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ కుమార్ మాట్లాడుతూ. .అక్రమాలకు పాల్పడితే ఎంతటి వరైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



సిజ్ చేసిన లారి, ట్రాక్టర్

## కెటిఆర్‌ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు నర్మద

**కొడంగల్,మే 15,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్,మాజీ మంత్రి కెటిఆర్‌ను కొడంగల్ నియోజకవర్గ బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు కుర్వ నర్మద కిష్టప్ప మర్యాదపూర్వకంగా కలిశారు.శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బిఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని నందినగర్‌లో మాజీమంత్రి కేటిఆర్‌ను కలిసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కొడంగల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని మాజీ మంత్రి కెటిఆర్ సూచించినట్లు నర్మద కిష్టప్ప తెలిపారు.కెటిఆర్‌ను కలిసినవారిలో విజయ్ ఆర్యా క్షేత్రీయ,సత్యమ్మలు ఉన్నారు.



కెటిఆర్‌ను కలిసిన నర్మద కిష్టప్ప

## బక్రీద్ ను ప్రశాంతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న సి ఐ జానకి రాంరెడ్డి

**తలకొండపల్లి మే 15,ప్రభాత వార్త:** తలకొండపల్లి మండలంలోని ఆయా గ్రామాల ముస్లింలు బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంతంగా జరుపుకోవాలని తలకొండపల్లి ఇన్స్పెక్టర్ వి. జానకిరామ్ రెడ్డి అన్నారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ ఆవరణంలో ముస్లిం మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. బక్రీద్ సందర్భంగా గోవధ చేయవద్దని, ప్రభుత్వం గోవధను నిషేధించిందని తెలిపారు. మతాలను గౌరవించుకుంటూ పండుగలను నిర్వహించుకోవాలని, శాంతియుతంగా ఆనందోత్సాహాలతో జరుపుకొని మత సామరస్యానికి పాటుపడాలని పేర్కొన్నారు. సోషల్‌మీడియాలో మత ఘర్షణలను ప్రేరేపించే వార్త ఏమైనా వస్తే నమ్మవద్దని కోరారు. చిన్న సంఘటన జరిగినా పోలీసులకు, డయ ల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. ముస్లిం మత పెద్దల సలహాలు, సూచనలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏ ఎస్ ఐ విష్ణువర్ధన్ రెడ్డి, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

# బొంతకుంటవాగును రక్షించండి

## హైడ్రా కమిషనర్‌కు కాంగ్రెస్ నేత ఫిర్యాదు

**ఘట్‌కేసర్ రూరల్, మే 15, ప్రభాత వార్త:** పోచారం డివిజన్ యంనంపేట్ గ్రామ పరిధిలోని బొంతకుంట వాగును మట్టితో నింపి అక్రమణకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి గణేశ్ యాదవ్ శుక్రవారం కలిసి ఫిర్యాదు చేశారు. హైడ్రా కమిషనర్‌తో పాటు ఇరిగేషన్ ఎస్‌ఈ శ్రీనివాస్‌ను కలిసి సమస్యను వివరించినట్లు తెలిపారు. యంనంపేట్‌లోని బొంతకుంట వాగులో గతంలో నిర్మించిన చెక్‌డ్యాంలోకి ఓ రియల్ వ్యాపారి మట్టితో నింపి చదును చేస్తూ నీటి సహజ ప్రవాహాన్ని దారి మళ్లించే యత్నానికి పాల్పడ్డారు. రీయల్ వ్యాపారి చర్యల వల్ల వర్షాకాలంలో వరదలు వచ్చినప్పుడు సమీపంలోనే ఉన్నా కాలనీలకు వరదముప్పు ఏర్పడే ప్రమాదం పొంచి ఉంది. ప్రజల భద్రత, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు, ఇరిగేషన్ ఎస్‌ఈ. శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేసినట్లు కాంగ్రెస్ నేత గణేశ్ యాదవ్ తెలిపారు. హైడ్రా కమిషనర్‌ను కలిసిన వారిలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సహదేవ్ గౌడ్, పోలగోని లక్ష్మణ్ గౌడ్‌లున్నారు.



యంనంపేట్ బొంతకుంట వాగు అక్రమణకు గురికాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదు చేసిన డివిజన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గణేశ్ యాదవ్.

# వేసవి కాలం(రాగి అంబలి)తో ఆరోగ్యం సుభిక్షం

.. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ షఫీ బాబా

..మానవసేవ యే మాధవసేవ అంటూ (రాగి అంబలి)పంపిణీ

**తలకొండపల్లి ,మే 15,ప్రభాత వార్త:** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన వెల్జాల్ చలివేంద్రం దగ్గర హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ షఫీ బాబా (రాగి అంబలి) పంపిణి,చేసి వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది.

ఈ సందర్భంగా షఫీ బాబా మాట్లాడుతూ... వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహర్తిని తీర్చడానికి మంచి మనసుతో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు.గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆయిల్ శ్రీశైలం గౌడ్,సాయి కుమార్ గౌడ్,ఆయిల్ ప్రసాద్ గౌడ్,నరసింహా ముదిరాజ్,విజయ్ యాదవ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయానికి 300 పుస్తకాలు బహూకరణ

**షాద్‌నగర్, మే 15, ప్రభాతవార్త :** ప్రజా పాలనప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా గ్రేడ్‌వన్ శాఖ గ్రంథాలయం అభివృద్ధి కమిటీ షాద్ నగర్ ఆధ్వర్యంలో స్థానిక గ్రంథాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఫరూక్ నగర్ మండల విద్యాశాఖ అధికారి ఎం.ఈ.ఓ మనోహర్ విచ్చేసి, గ్రంథాలయంలో నిర్వహిస్తున్న పుస్తక ప్రదర్శనలో పాల్గొని,నేటి సమాజానికి గ్రంథాలయాలు జీవన సోపానానికి ఎంతో దోహదపడతాయని,పుస్తకాలు చదవడం వలన జ్ఞానంతో పాటు విజ్ఞానాన్ని కూడా పొందవచ్చు అని అన్నారు.ఈ గ్రంథాలయంలో విద్యార్థిని విద్యార్థులకు, పెద్దలకు,మహిళలకు,దేశ సాంప్రదాయానికి సంబంధించిన మరియు పౌరాణిక పుస్తకాలు సైతం ఇక్కడ ప్రదర్శించడం ఎంతోఅభినందనీయమన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు ఈ గ్రంథాలయాన్ని సందర్శించాలని,వారికి అవసరమైన పుస్తకాలను ఎంచుకొని చదువుకోవడానికి, ఎంతో వీలుంటుందని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ చైర్మన్ కొప్పుల మదన్ మోహన్ రెడ్డి,వైస్ చైర్మన్ లు నక్క బాల్ రాజ్ యాదవ్,సి.వీరేష్, ప్రధాన కార్యదర్శి క్యాసెట్ శ్రీనివాస్, ట్రెజరర్ నీళ్ల రవీందర్ గౌడ్, జాయింట్ ట్రెజరర్ కత్తి చంద్రశేఖర్ అప్ప,డైరెక్టర్లు,ర్యాకల శ్రీకాంత్ ముదిరాజ్,కాట్నా రాజేష్ లద్దు, చీపిరి శివరాములు యాదవ్,కే.రవి నాయక్ ఎంబడి అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయానికి పుస్తకాలు బహూకరిస్తున్న దృశ్యం

# ఘనంగా 18వ విశ్వశాంతియాగం



ఎదులాబాద్‌లో విశ్వశాంతియాగం నిర్వహిస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, మే 15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్‌లోని శ్రీభ్రమరాంబికా మల్లిఖార్జునస్వామి దేవాలయంలో శుక్రవారం 18వ విశ్వశాంతియాగం ఘనంగా నిర్వహించారు. ఆలయ యజ్ఞ నిర్వహణకర్త కంట్లం గౌరీశంకర్ ఆధ్వర్యంలో ప్రతినెల మాసశివరాత్రి రోజున లోకకళ్యాణార్థం విశ్వశాంతియాగం నిర్వహిస్తున్నారు. మల్లిఖార్జునస్వామికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ ఆవరణలోని విష్ణువినాయక కళ్యాణ మండపంలో విశ్వశాంతి యజ్ఞం నిర్వహించారు. దంపతులు జొన్నల ఉమశ్రీ–అనిల్‌కుమార్, కంట్లం గౌరీశంకర్, కంట్లం నరేశ్, కంట్లం ప్రదీప్ కుమార్ యజ్ఞంలో పాల్గొన్నారు. అర్చకులు శ్యామ్‌కుమార్ మంత్రోచ్చారణాల మధ్య విశ్వశాంతిహోమం ఘనంగా జరిపారు. ప్రపంచంలో శాంతి నెలకొని ప్రజలందరూ సుభీష్టంగా ఉండాలని పరమేశ్వరున్ని వేడుకుంటూ ప్రతినెలా యగం చేస్తున్నామని గౌరీశంకర్ తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఘట్‌కేసర్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు ఎర్రోళ్ల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు పరిష్కరించాలని ఆందోళన

**శామీర్‌పేట, మే 15, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, అదే విధంగా భూ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద జిల్లా రైతుసంఘం నాయకులు నిమ్మల నర్సింహ్మా ఆధ్వర్యంలో నిరసన తెలిపి, ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద, శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘం వద్ద నిరసనలు తెలిపి వారికి వినతిపత్రాలను అందజేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అఖిల భారత కిసాన్ సభ మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను రైతు సంఘం నాయకులు నిర్వహించారు. ప్రభుత్వం సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని, నామినేటెడ్ పద్ధతిని విరమించుకోవాలని అన్నారు. శామీర్‌పేట మండలంలో ఉన్న భూసమస్యలను ప్రభుత్వం సంబంధిత అధికారులు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాలను అందజేశారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు సందర్శించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతుసంఘం కోశాధికారి డిజి నరేందర్‌ప్రసాద్, జిల్లా గౌరవాధ్యక్షులు డిజి సాయిలుగౌడ్,రైతు నాయకులు డి.భూమయ్య, చీర్ల కౌసల్య, ఎస్.హనుమాన్‌రెడ్డి, గాజుల పెంటమ్మ, జిల్లా అధ్యక్షులు జంగయ్యయాదవ్, ఏ సురేశ్, ఎం.కొండయ్య, పి.నర్సింహ్మా, బి.రాజిరెడ్డి, చీర్ల కళమ్మ, పలువురు రైతు సంఘం సభ్యులు పాల్గొన్నారు.




శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద జిల్లా రైతుసంఘం ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేసిన రైతు సంఘం నాయకుల దృశ్యం

## ధాన్యం కనీసమద్దతు ధర పెంపుపై బిజెపి నేతల హర్షం

**ఘట్‌కేసర్, మే 15, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వడ్ల కనీస మద్దతుధరను పెంచిందని బిజెపి రాష్ట్రకార్యవర్గసభ్యులు–ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్‌లోని తిరుమలయ్యబండ వద్ద వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బిజెపి నాయకులు బృందం సందర్శించింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ రైతుల కోసం వరిధాన్యం కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)ని పాత రూ.2,300 నుంచి కొత్తగా రూ.2,372కు పెంచి క్వింటాళ్‌కు రూ.72 అదనంగా ప్రకటించిందని రైతులకు తెలియ జేశారు. ఈసందర్భంగా రైతులకు బిజెపి నాయకులు మిఠాయిలు పంపిణీ చేశారు. పిఎం కిసాన్, ప్రధాన్ మంత్రి ఫసల్ భీమా యోజన వంటి పథకాల ద్వారా రైతులకు నేరుగా ఆర్థికసాయం అందుతుందని సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. రైతు పండించిన ప్రతిగింజకు సరైన గిట్టుబాటు ధర అందించేలా కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ బట్టె శంకర్, ఎస్‌సీ మోర్చ జిల్లా అధ్యక్షులు కప్పరగళ్ల కరుణాకర్, రూరల్ జిల్లా మీడియా కన్వీనర్ చలువాది ప్రవీణ్‌రావు, మండల ప్రధాన కార్యదర్శి పోలు భాస్కర్‌గౌడ్, బూత్ అధ్యక్షులు ఎర్రోళ్ల మురళీ, ఆముద రాము, సంకు మల్లేశ్, గట్టుపల్లి మల్లేశ్, కుమారస్వామి, రాంచందర్, రైతులు పాల్గొన్నారు.



వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి తదితరులు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**ఘట్‌కేసర్, మే 15, ప్రభాతవార్త:** సైబర్ నేరాల పట్ల జాగ్రత్త వహించాలని ఘట్‌కేసర్ ఎస్ఐ బి.ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ డివిజన్ కొండాపూర్‌లోని విజ్ఞాన్ మహిళా కళాశాలలో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్‌హెచ్‌ఓ ఆదేశాల మేరకు ఎస్ఐ ప్రభాకర్‌రెడ్డి పాల్గొని సైబర్ నేరాలు జరుగుతున్న తీరును వివరించారు.

సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫోటో, పోస్టింగ్స్, ఆన్‌లైన్ చెల్లింపులపై ఆయన విద్యార్థినులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల భారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావునాయుడు, సైబర్ వారియర్ కుమారి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



## జ్ఞానదాత్రి సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు

### గ్రంథాలయాల ద్వారానే విజ్ఞాన సముపార్జన సాధ్యం.. ధారూర్ ఎంఈఓ

**ధారూర్, మే 15, ప్రభాత వార్త:** ధారూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ గ్రంథాలయంలోప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాధికారి చెన్నయ్య ముందుగా జ్ఞానదాత్రి సరస్వతి దేవి పటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1992లో స్థాపించబడిన ఈ గ్రంథాలయంలో అన్ని రకాల విజ్ఞానదాయకమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నేటి యువత, విద్యార్థులు తమ విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం కోసం ప్రతిరోజూ లైబ్రరీకి రావడాన్ని ఒక అలవాటుగా మార్చుకోవాలని పిలుపు నిచ్చారు. పుస్తక పఠనం ద్వారా మన సంస్కృతీ సంప్రదాయాలతో పాటు మన చరిత్రను, ప్రస్తుత సమాజంలో జరుగుతున్న విభిన్న అంశాలను తెలుసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ఇదే సమయంలో స్థానిక పాఠకులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ గ్రంథాలయానికి పర్మనెంట్ లైబ్రరియన్‌ను నియమించేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అలాగే పాఠకుల విజ్ఞప్తిని మన్నిస్తూ, త్వరలోనే లైబ్రరీలో ఒక ఉర్దూ దినపత్రికను కూడా వేయిస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ప్రమీల గౌడ్, జనార్దన్, డీసీసీ కార్యదర్శి బాబా ఖాన్, బుజ్జయ్య గౌడ్, అమరేశ్వర్, సెక్రెటరీ అంజ్యానాయక్, పలువురు పాఠకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

## విట్ అకాడమీకి నేతల అభినందన

**షాద్‌నగర్, మే 15, ప్రభాతవార్త :** షాద్ నగర్ పట్టణంలోని యమ్మీ బేకరీ వెనుకాల విట్ డాక్టర్స్ అకాడమి ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్ మారం శ్రీనివాస్, ఇతర డైరెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి హాజరై యాజమాన్యానికి అభినందనలు తెలిపారు షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు తక్కువ ఫీజులో నాణ్యమైన బోధన అందించి భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో తీర్చి దిద్దే బాధ్యత తీసుకోవాలని విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. యాజమాన్యం ప్రతినిధులు విష్ణువర్ధన్ రెడ్డిని సత్కరించి మేమెంటో అందించారు.



సరస్వతి విగ్రహావిష్కరణ ఆహ్వాన పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

## 21న సరస్వతి దేవి విగ్రహావిష్కరణ

**షాద్‌నగర్, మే 15, ప్రభాతవార్త :** ఈనెల 21న షాద్ నగర్ పట్టణంలో గ్రేడ్ 1శాఖ గ్రంథాలయం వారి ఆధ్వర్యంలో శ్రీ సరస్వతి దేవి విగ్రహావిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ ను ఆహ్వానించిన్న గ్రంథాలయ కమిటీ చైర్మన్ కొప్పుల మదన్ మోహన్ రెడ్డి,వైస్ చైర్మన్ లు నక్క బాల్ రాజ్ యాదవ్,సి.వీరేష్, ప్రధాన కార్యదర్శి క్యాసెట్ శ్రీనివాస్, ట్రెజరర్ నీళ్ల రవీందర్ గౌడ్, జాయింట్ ట్రెజరర్ కత్తి చంద్రశేఖర్ అప్ప, డైరెక్టర్లు, ర్యాకల శ్రీకాంత్ ముదిరాజ్, కాట్నా రాజేష్ లద్దు, చీపిరి శివరాములు యాదవ్,కే.రవి నాయక్ ఎంబడి అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కమ్యూనిటీ భవన నిర్మాణ పనులు పరిశీలిస్తున్న దృశ్యం

## కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు వేగవంతం

**షాద్‌నగర్, మే 15, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపల్ 15వార్డులో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించిన షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, నేతలు సాదిక్, శ్రీశైలం గౌడ్, మాజీ ఎంపీపీ ఇద్రిస్ మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ల లింగంకు బిఆర్ఎస్ నేతల పరామర్శ

**షాద్‌నగర్, మే 15, ప్రభాతవార్త:** ఫరూఖ్ నగర్ మండలం ఎలికట్ట గ్రామానికి చెందిన ఆర్ల లింగం ఇటీవల ఊపిరితిత్తుల శస్త్ర చికిత్స చేయించు కొని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా, వారి స్వగృహానికి వెళ్లిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యం చెబుతూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షి ంచారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. పరామ ర్శించిన వారిలో సీనియర్ నాయకులు సంజీవయ్య, మాజీ సర్పంచ్ సాయి ప్రసాద్



లింగంను పరామర్శిస్తున్న రవీందర్‌యాదవ్

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, CHANDARS VARAPRASAD, R/o H.No. 6-82, Pilligundla, Shankarpally, RR District-501203, have Changed My Name as CHANDERS VARAPRASAD RAO.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



బాధితులు సిఎం సహాయం చెక్కు అందజేస్తున్న సర్పంచ్ భాస్కర్ గౌడ్

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

**కేశంపేట, మే 15, ప్రభాతవార్త:** ఆపదలో ఉండి ఆసుపత్రిలో చూపించుకునేందుకు ఆర్థిక స్తోమత లేని నిరుపేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని నిర్దవెల్లి గ్రామ సర్పంచ్ భాస్కర్ గౌడ్ అన్నారు. కేశంపేట మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో శనివారం గ్రామానికి చెందిన పినమోని లలితకు రూ.60వేలు ,ఆకుల చంద్రకళకు రూ.48,500,సిల్వేరు రవికుమార్‌కు రూ.30,500,సయ్యద్ ఇక్బాల్‌కు రూ.20,500 మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గ్రామ ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ అనారోగ్య బాధితులకు ఆరోగ్యశ్రీతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు నివారించే దిశగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో అందజేస్తున్నామని వెల్లడించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే విర్లపల్లి శంకరుకు చెక్కులు వచ్చేందుకు కృషి చేసిన సర్పంచ్ భాస్కర్ గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సఫూర ఆమేర్, వార్డు సభ్యులు చంద్రయ్య, రమేష్ నాయక్, చెన్నయ్య, రిజ్వానబేగం మోహిజ్, నాయకులు దిద్దెల జంగయ్య, ముత్యాలు, ఖాజా పాషా, కమ్మరి రవి, మల్లేష్ , రాజేందర్, అజహర్ , రమేష్ , సాదిక్, బాల్ రాజు, కారో బార్ శివ తదితరులు పాల్గొన్నారు.

### నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్ వేణుగోపాలాచారి

**కేశంపేట, మే 15, ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామంలో 1 వ వార్డులో గత కొన్ని రోజులుగా తాగునీటి సమస్య ఏర్పడింది కాలనీ వాసుల ద్వారా విషయం తెలుసుకున్న సర్పంచ్ వేణుగోపాలాచారి వెంటనే సమస్యను పరిష్కరించేందుకు శనివారం నూతనంగా జెట్ మోటార్‌ను ఏర్పాటుచేసి కాలనీలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించారు. దీంతో కాలనీవాసులు హర్షం వ్యక్తంచేస్తూ సర్పంచ్ మరియు పాలకవర్గాన్నికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు నల్లపూలు మురళీ ధర్ రెడ్డి గ్రామ ఉపసర్పంచ్ షకీల్ కుమ్మరి రామచంద్రయ్య, బలవంత రెడ్డి, బ్రహ్మయ్య పుండరీకం, పంచాయతీ కార్యదర్శి సందీప్, వార్డు సభ్యులు సయ్యద్ సలీం, బ్యాగరి యాదమ్మ, గ్రామస్తుల పురుషోత్తం శేఖర్ రామచంద్రి, కాలనీవాసులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



### ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడిఒ



ఉపాధిహామి కూలీలతో ఎంపిడిఒ రవిచంద్ర కుమార్ రెడ్డి

**కేశంపేట, మే 15, ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని బైర్కాన్ పల్లి, కొత్తపేట, బోదునంపల్లి, గ్రామాలలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను శనివారం ఎంపిడిఒ రవిచంద్ర కుమార్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ పనులను చేసేందుకు జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగించుకోవాలని ఆయన అన్నారు ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా ఉదయం నుండి నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం ద్వారా రెండుసార్లు తంబు చేయవలసి ఉంటుందని పనులకు వచ్చేవారు ఉదయం 5:30 నుండి పనులు ప్రారంభమవుతాయని ముందుగా వచ్చిన వారికి ముందుగానే హాజరు పట్టిక నమోదుచేసి లేటుగా వచ్చిన వారికి రెండవ హాజరు పట్టికను నమోదు చేయవలసి ఉంటుందని ఈ ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అందరూ ఉపాధిహామీ పనులకు ఉదయం త్వరగా వచ్చి పనులను పూర్తి చేసుకొని త్వరగా వెళ్లేందుకు వీలు ఉంటుందని ఆయన అన్నారు. పనిచేయు ప్రదేశాలలో మంచినీరు, ఓఆర్ఎస్,ప్యాకెట్లు వారికి నీడ వసతి ఏర్పాటు చేయవలసిన పని ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులకు అప్పజెప్పడం జరిగిందని ఆయన తెలిపారు. వన మహోత్సవం కింద ఈ సంవత్సరానికి 174000 మొక్కలను పెంచడానికి నర్సరీలకు టార్గెట్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. రైతులు హార్టికల్చర్‌లో భాగంగా పండ్ల తోటలు ఈత వనము మొదలగు తోటలను పెంపకం చేయుటకు అర్హులైన రైతులు ఆయా గ్రామపంచాయతీ కార్యదర్శులను సంప్రదించి ఈ పథకములను సద్వినియోగించుకోవాలని ఆయన కోరారు. మండలంలో మొత్తం 951 మంది ఉపాధి హామీ పనులకు హాజరవుతున్నారని జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ప్రతిరోజు ఉపాధి హామీ పనులకు హాజరుకావాలని ఎంపిడిఒ కోరారు.



విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న చీర్యాల ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణ దంపతులు





ద్వారకా తిరుమల స్వామివారిని దర్శించుకున్న చీర్యాల ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణ దంపతులు

### విజయవాడ,ద్వారకా తిరుమల ఆలయాలను దర్శించుకున్న లక్ష్మీనారాయణ

**కీసర,మే15,ప్రభాతవార్త:** విజయవాడ కనకదుర్గ,ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శించుకున్న చీర్యాల లక్ష్మీనృసింహ్మా స్వామి ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ దంపతులు శుక్రవారం దర్శించు కున్నారు.ఆలయానికి చేరుకున్న వీరికి అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.అమ్మవారిని,స్వామివారిని దర్శించుకున్న ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ మండపంలో వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం అందజేశారు. అమ్మవారి,స్వామివారి శేషవస్త్రం,తీర్ద ప్రసాదాలు అందజేశారు.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీహరిగౌడ్,హరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన పరిగి ఎంపిడిఒ

**పరిగి ,మే 15, ప్రభాతవార్త :** వరి కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని , రైతులకు కనీస వసతులు కల్పించాలని పరిగి ఎంపిడిఓ హరిప్రియరెడ్డి తెలిపారు.శుక్రవారం గడిసింగాపూర్ ,సుల్తాన్ పూర్ గ్రామలలో వరి కొనుగోలు కేంద్రాలను ఎంపిడిఓ సందర్శించారు. రైతు తెచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన తూకం వేసేలా చర్యలు తీసుకోవాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా సంచులను అందుబాటులో ఉంచేలా చూడాలని సిబ్బందికి సూచించారు.ధాన్యం విక్రయాలకు వచ్చిన రైతులకు కనీస వసతులు కల్పించాలని, రశీదులు ఎప్పటికప్పుడు రైతులకు అందేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో పరిగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ రాములు, ఏఈఓ రాధిక,పంచాయతీ సెక్రటరీ మొగులయ్య,సర్పంచ్ అలవేలు ,వార్డు మెంబర్లు ,రైతులు పాల్గొన్నారు.



వరి కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తున్న ఎంపిడిఓ హరిప్రియారెడ్డి

## బాలాజీ స్వామికి పంచలోహాల తొడుగు బహూకరణ

విరాళంగా అందజేసిన కీర్తినవీన్ కుటుంబ సభ్యులు

**ఘట్‌కేసర్ రూరల్, మే 15, ప్రభాత వార్త:** ఘట్‌కేసర్ మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన కందుల కీర్తినవీన్ ముదిరాజ్ దంపతులు గ్రామంలోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి అమ్మవార్ల విగ్రహాలకు పంచలోహాల తొడుగును చేయించి శుక్రవారం ఆలయ వేదపండితుడు వినయ్‌శర్మకు అందజేసినట్లు తెలిపారు. పోచారం డివిజన్ పరిధిలోని వెంకటాపూర్ శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామికి దాదాపు రూ.60వేలు విలువకల్గిన పంచలోహాలతో కూడిన తొడుగును స్వామివారికి అందజేశారు. స్వామి వారికి కందుల కీర్తినవీన్ దంపతులు విలువైన కానుక విరాళంగా ఇవ్వడం పట్ల గ్రామస్తులు, ఆలయ వేదపండితులు హర్షం వ్యక్తం చేశారు. దేవుని పట్ల విశ్వాసం ఉంచి దేవాలయ అభివృద్ధికి కృషికి పురజనులు ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు.



వెంకటాపూర్‌లో బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి 60 వేల రూపాయల విలువైన పంచలోహ తొడుపును ఆలయ పూజారికి విరాళంగా అందజేస్తున్న కీర్తినవీన్ కుటుంబ సభ్యులు.

## లుఫ్తాన్సా ఎయిర్లైన్స్ విమానంకు బాంబు బెదిరింపు

**రంగారెడ్డి అర్బన్, మే 15,ప్రభాతవార్త :** లుఫ్తాన్సా ఎయిర్లైన్స్ కు చెందిన విమానం శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి వస్తుండగా బాంబు ఉందంటూ అగంతకులు పంపించిన మెయిల్ కలకలం రేపింది.విమానం గాలిలో ఉన్నప్పుడే జర్మనీలోని ఫ్రాంక్ఫర్ట్ నుంచి శంషాబాద్‌కు వస్తున్న ఎల్హెచ్ 754 విమానంలో బాంబు ఉందంటూ విమానయాన సంస్థకు గుర్తు తెలియని వ్యక్తి నుంచి ఈమెయిల్ వచ్చింది. దీంతో అధికారులు వెంటనే అప్రమత్తమై హై అలర్ట్ ప్రకటించారు.అనంతరం విమానం శంషాబాద్లో ల్యాండ్ అయిన వెంటనే, దానిని ఐసోలేషన్ బేకు తరలించారు. బాంబు, డాగ్ స్క్వాడ్ సహాయంతో విమానం మొత్తం, ప్రయాణికుల లగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సుదీర్ఘ తనిఖీల తర్వాత విమానంలో ఎలాంటి పేలుడు పదార్థాలు లేవని అధికారులు నిర్ధారించారు. దీంతో ఆ బెదిరింపు ఈమెయిల్ ఫేక్ అని తేల్చాడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ తప్పుడు బెదిరింపు ఈమెయిల్ పంపిన వ్యక్తిని గుర్తించేందుకు సైబర్ క్రైమ్ పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

## ప్రాచీన కళలను భవిష్యత్ తరాలకు అందిద్దాం!

బిజెపి మండల అధ్యక్షులు చిట్టెం!

**కొందుర్గు మే 15, ప్రభాతవార్త :** ప్రాచీన కళ్లాలను కాపాడి వాటిని భవిష్యత్ తరాలకు అందిద్దామని బిజెపి మండల శాఖ అధ్యక్షులు చిట్టెం లక్ష్మీ మ్రకాంత్ రెడ్డి అన్నారు.

మండల పరిధిలోని గంగన్నగూడెం గ్రామంలో గత రెండు రోజులుగా వైభవంగా భక్త ప్రహ్లాద వీధి నాటక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు కష్టసుఖాలు మరిచిపోయేందుకు పురాణ, ఇత్యాసాలను నాటక రూపంలో ప్రదర్శిస్తే వాటిని తిలకించి ఎంతో ఆనందపడే వారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత టెక్నాలజీకాలంలో అనేక మార్పులు రావడంతో ప్రాచీన కళలన్నీ అంతరించిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అక్కడక్కడ కొన్ని గ్రామాల్లో ఉన్న కళాకారులు వాటిని కొనసాగిస్తున్న వారిని ఆయన అభినందించారు. గత రెండు రోజులుగా నిర్వహిస్తున్నాం, వీధి నాటకానికి ప్రేక్షకుల నుండి ఎంతో ఆదరణ లభించింది. గురువారం రాత్రి లక్ష్మీ మ్ర కాంత్ రెడ్డి నరసింహ స్వామి అవతారం పాత్ర ఎంతో బాగుందని ప్రేక్షకులు తెలిపారు. సాంస్కృతిక వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని ఆశ యంతోని ఈ వీధి నాటకంలో పాత్ర పోషించాలని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పంతులు మల్లేష్‌తోపాటు కళా కారులు భీమయ్య కృష్ణయ్య రామచంద్రయ్య వెంకటయ్య బాలా చారి కృష్ణమాచారి సానమోని శీను పల్లె శ్రీనివాసు యాదయ్య రాములు మధు చరణ్ తదితరులు



## ఇంటి నుండి వెళ్లి...శవమై తేలి

- చెరువులో సీతయ్య మృతదేహం లభ్యం

**రంగారెడ్డి అర్బన్ మే 15,ప్రభాతవార్త :** ఇంటి నుండి వెళ్లిన ఓ వ్యక్తి నల్ల చెరువు లో శవమై తేలిన ఘటన శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు వివరాలు ప్రకారం....మదనపల్లి కొత్త తండాకు చెందిన కొర్ర సీత్య (84) పొలం పనులు ముగించుకొని ఈనెల 13న ఇంటికి వచ్చి రాత్రి ఇంట్లో నిద్రించారు.గురువారం ఉదయం భార్య గుమ్మిలి లేచి చూడగా సీతయ్య కనిపించలేదు.అయితే ఎప్పటిలాగే పొలంపనికి వెళ్ళాడేమోనని భార్యభావించింది. సాయంత్రమైనా ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు.శుక్రవారం ఉదయం మృతుడి బంధువు కోర్ర భాస్కర్ పొలం పనులకు వెళ్లే క్రమంలో నల్ల చెరువు వద్ద స్థానికులు పోలీసులు గుమిగూడి ఉండడంతో అతను అక్కడికి వెళ్లి చూడగా సీతయ్య మృతదేహంగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం ఇచ్చి మృతదేహాన్ని అందజేశారు. అయితే సీతయ్య మద్యం మత్తులో చేపల వేటకు వెళ్లి చెరువులో పడి మృతి చెంది ఉంటాడని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

### పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం

**చౌడపూర్, మే15,ప్రభాతవార్త :**
పేదవాడికి సొంతింటి కలను కాంగ్రెస్ తోనే సాధ్యమని మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు. శుక్రవారం చౌడపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన లబ్దిదారులు బంక మమత విశ్వయ్య, మంచమోని సత్తమ్మ వెంకటయ్యల ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశంలో నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని ఇల్లు లేని పేదవాడికి సొంతింటి కల ప్రజాప్రభుత్వం నెరవేర్చిందని, గత ప్రభుత్వాలు పేదవాళ్ల గురించి ఆలోచించడం మర్చిపోయి వాళ్ళ యొక్క సొంత ప్రయోజనాలకే ప్రాధాన్యతఇచ్చారని అన్నారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో అర్హులకు ఇందిరమ్మ ఇండ్లను పూర్తిచేశామని,గ్రామాలలో సిసి రోడ్లు,డ్రైనేజి పనులను వేగంగా పూర్తి చేశామన్నారు.ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు అశోక్ కుమార్,మండల నాయకులు నరసింహారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శిగా దామోదర్ రెడ్డి,ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజేందర్ రెడ్డి, సర్పంచ్ ఇందిరా సత్య కుమార్,మరికల్ నర్సింలు, నీర్ సబ్ తండా సర్పంచ్ నారాయణ,నరేంద్ర ప్రసాద్,ఉపసర్పంచ్ పాండు,రాజేందర్ గౌడ్,నాయకులు, పాల్గొన్నారు.



ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న నాయకులు





విద్యావారోత్సవాలలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

### గ్రంథాలయాలు జ్ఞానానికి నిలయాలు

..మండల విద్యాధికారి నర్సింగ్‌రావు

**పెద్దేముల్, మే 15, ప్రభాతవార్త:** గ్రంథాలయాలు జ్ఞానానికి నిలయాలని మండల విద్యాదికారి నర్సింగ్‌రావు అన్నారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక విద్యావారోత్సవాలలో భాగంగా శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యంఈఓ నర్సింగ్‌రావు మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల వ్యక్తిత్వ వికాసం, విజ్ఞానం పెరుగుతాయని అన్నారు. డిజిటల్ యుగంలో కూడా పుస్తకాల అవసరం తగ్గలేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాలు విద్యా అభివృద్ధికి కేంద్రాలుగా మారు తున్నాయని అన్నారు. సర్పంచ్ డివై నర్సిములు మాట్లాడుతూ గ్రంథాలయంలో పుస్తకాలను సద్వినియోగం చేసుకొని మంచి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. పుస్తకాలను వెలకట్టలేమని, పుస్తకాలు చదవడం వల్ల సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ డివై ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి లాలప్ప, కారోబార్ నర్సిరెడ్డి, జడ్‌పిహెచ్ఎస్ హెచ్ఎం సునిత, ఇంచార్జ్ లైబ్రేరియన్ రఘు, యంఐఎస్ క్రిష్ణ, పిఆర్‌పిఎస్ నర్సిములు, వెంకటేష్ గ్రామ యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్ రజితవెంకటేష్

### యువత పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలి

పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ రజితవెంకటేష్

**పరిగి, మే 15, ప్రభాతవార్త:** యువత,ప్రజలు గ్రంథాల యాలను సద్వినియోగపరచుకోవాలని, పుస్తక పఠనంపై ఆసక్తి పెంచుకోవాలని పరిగి మున్సిపల్ చైర్‌పర్సన్ రజితవెంకటేష్ తెలిపారు.పరిగి పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో ప్రజాపాలన ప్రగతిప్రణాళిక విద్యావారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ దినోత్స వాన్ని నిర్వహించారు. రజిత వెంకటేష్ మాట్లాడుతూ గ్రంథాల యాలని ఉపయోగించుకొని విద్యార్థులు తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని, గ్రంథాలయాన్ని సందర్శించి గ్రంథాలయ సేవల్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సునీత, ఎంఈఓఅంజయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయ్యూబ్, మున్సిపల్ వైస్ చైర్మన్ హనుమంతు, కౌన్సిలర్లు యూసుఫ్,ఎజాస్, ఆరిఫ్ పటేల్,బాదం అఖిల శ్రీనివాస్, లైబ్రేరియన్ విద్యార్థులు పాల్గొన్నారు .

### గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి

**మేడ్చల్, మే 15, ప్రభాతవార్త :** గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని జ్ఞానాన్ని ఆర్జించాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో శుక్రవారం మేడ్చల్‌లోని జిల్లా గ్రంథాలయంలో లైబ్రరీ డే కార్యక్రమాన్ని డీఈవో అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన డీఈవో మాట్లాడుతూ జ్ఞానాన్ని అర్జించేందుకుగాను గ్రంథాలయాలు అందరికి అనువైనవని, జ్ఞానాన్ని సముపార్జించే విద్యార్థులకు, బోధించే ఉపాధ్యాయులకు, కొత్త విషయాలను అన్వేషించే పరిశోధకులకు గ్రంథాలయం ఓ పవిత్రమైన ప్రదేశమని అన్నారు. ప్రతి ఒక్కరు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని కోరారు. అనంతరం జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీవాస్‌రెడ్డి మాట్లాడుతూ మన చరిత్ర, సంస్కృతిని పుస్తకాల ద్వారా భావి తరాలకు అందించేది గ్రంథాలయాలని, గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింహ్లు యాదవ్, ఎంఈఓ శంకరయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.





కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఈఓ విజయకుమారి

### గంథాలయాలు దేవాలయాలతో సమానం

సర్పంచ్ ఖిజర్‌పాష,తహశీల్దారు విజయ్ కుమార్



పూడూరు గ్రంథాలయంలో సరస్వతీదేవి చిత్రపటానికి పూజలు చేస్తున్న సర్పంచ్ ఖిజర్‌పాష,తహశీల్దారు విజయ్‌కుమార్ తదితరులు

**పూడూరు, మే 15, ప్రభాతవార్త :** గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమని వాటిని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ఖిజర్‌పాష,తహశీల్దారు విజయ్ కుమార్ పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రంథాలయం వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పూడూరు మండల కేంద్రంలోని గ్రంథాలయంలో పాఠకులతో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గ్రంథాలు నిధుల్లాంటివని ఏ సమయంలోనైన మనిషి పరిజ్ఞా నానికి తోడ్పడుతాయని వివరించారు.గ్రంథాలయాల్లో వ్యవసాయ రంగంతోపాటు,విద్య,వైద్యం,శాస్త్ర సాంకేతికరంగాలకు చెందిన పుస్తకాలు,నీతి,నియమాలు,న్యాయం,ధర్మాలకు చెందిన పురాణ గాధల కు చెందిన గ్రంథాలు లభ్యమవుతాయని తెలియజేశారు.ఈ కార్య క్రమంలో ఉపసర్పంచ్ రాందాసు,ఎంపిడిఓ పాండు,ఎంఇఓ సాయిరెడ్డి, లైబ్రరియన్ చంద్రమౌళి,పంచాయతి కార్యదర్శి రవి,విఆర్ఓ నర్సింహ రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, రాఘవేందర్, పాఠకులు రవి,రాములు,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

### గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

ఎంఇఒ రాంరెడ్డి



గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న ఎంఈఓ రాంరెడ్డి

**కొడంగల్,మే 15,ప్రభాతవార్త:**
గ్రంథాలయాలు విజ్ఞాన బంధాగారాలని,చదువుతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలు ఎంతో ఉపయోగపడుతాయని మండల విధ్యాధికారి కల్వకోటి రాంరెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యానవారోత్స వాల్లోభాగంగా శుక్రవారం కొడంగల్‌లోని గ్రంథాలయంలో గ్రంథాలయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హజరైన ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో పఠనాశక్తిని పెంపొందించడంలో గ్రంథాలయాలు విజ్ఞాన గనులని పేర్కొన్నారు.ఉపాధ్యాయులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా నిరంతర జ్ఞాన సముపార్జన కోసం గ్రంథాలయాలను విరివిగా వినియోగించుకోవాలని సూచించారు.ప్రతి ఉపాధ్యాయుడు గ్రంథాలయ సభ్యత్వం పొంది,విద్యార్థులకు ఆదర్శంగా నిలువాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం ఇటీవల ఉపాధ్యాయ నియమకాల్లో ఎంపికై కొడంగల్‌లోని సిపిఎస్ బాలుర ప్రైమరీ పాఠశాలలో నూతన ఉపాధ్యాయురాలికి బాధ్యతలు చేపట్టిన మంజులకు అభినందనలు తెలిపారు.ఉపాధ్యాయులు సభ్యత్వం తీసుకోవాలని ఎంఇఒ పిలుపు మేరకు పలువురు ఉపాధ్యాయులు గ్రంథాలయ సభ్యత్వం తీసుకున్నారు.కార్యక్రమంలో లైబ్రేరియన్ రమేష్ మాట్లాడుతూ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న వసతులను వివరిస్తూ సభ్యత్వం తీసుకున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రంథాలయంలో పుస్తకాలు విద్యా రంగంపై సానుకూల ప్రభావం చూపుతుందని,విద్యార్థుల్లో పుస్తక పఠనం వల్ల మక్కువ పెరుగు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.అంతకుముందు గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కొత్త పుస్తకాల ప్రదర్శనను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ రమేష్,పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు రాధాకృష్ణ, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు అబ్దుల్ హక్, దినేష్‌సింగ్,గోపినాథ్,అశోక్,అబ్దుల్ హమీద్ బాషాలతో పాటు విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### ఘనంగా లైబ్రరీ డే నిర్వహణ



**మొయినాబాద్, మే 15, ప్రభాతవార్త :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక వారోత్సవాలలో భాగంగా శుక్రవారం మొయినాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో లైబ్రరీ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ సోనియా దర్శన్, మండల విద్యాధికారి మల్లయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో గ్రంథాలయంలో పుస్తకాలు చదవడం ద్వారా విద్యార్థుల్లో సమాజం పట్ల బాధ్యతను పెంపొందించడంలో గ్రంథాలయాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



పుస్తక ప్రదర్శన తిలకిస్తున్న నాయకులు

### పుస్తక ప్రదర్శనకు స్పందించిన నాయకులు

**తలకొండపల్లి మే 15 ,ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారంనాడు నిర్వహించిన పుస్తక ప్రదర్శనకు వివిధ పార్టీల నాయకులు స్పందించారు. స్థానిక గ్రంథాలయం ఆవరణంలో నిర్వహించిన ఈ పుస్తక ప్రదర్శనను పలువురు సందర్శించి పుస్తకాలను చరిత్ర భూగోళం తదితర విషయాలకు సంబంధించిన పుస్తకాలను చదివి అవగాహన చేసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మోహన్ రెడ్డి మాట్లాడుతూ పుస్తకాలు చదవడం ద్వారా మేదశక్తితో అనేక కొత్త విషయాలు తెలుసుకుంటారని సమాజం పట్ల పూర్తి అవగాహన కలుగుతుందని ఆయన ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### పుస్తకాల ప్రదర్శన

**శామీర్‌పేట, మే 15, ప్రభాతవార్త:** ప్రజాపాలన-విద్యా వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శామీర్‌పేట గ్రంథాలయంలో పుస్తకాల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు గ్రంథపాలకులు పోచయ్య తెలిపారు. శుక్రవారం శామీర్‌పేటలోని గ్రంథాలయంలో లైబ్రరిడే సందర్భంగ పుస్తకాలను ప్రదర్శించారు. ఈ నెల 11నుంచి 17వ తేదీ వరకు విద్యా కార్యక్రమాలను నిర్వహిస్తున్నందున దీనికి సంబంధించి శుక్రవారం గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించి పాఠకులను పుస్తకాలపై అవగాహన కల్పించటం జరిగిందన్నారు.



శామీర్‌పేటలోని గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన నిర్వహించిన దృశ్యం